క్లుప్తంగా

అవిశ్వాసం కోరుతూ వినతి

చండూరు : చండూరు పురపాలక సంఘం చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్లపై అవిశ్వాసం ప్రవేశ పెట్టాలని కోరుతూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకు సోమవారం చండూరు మున్సిపల్ కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్, అనంత మంగమ్మ, మంచుకొండ కీర్తి, కొన్‌రెడ్డి యాదయ్య, గుంటి వెంకటేశం వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీలో మొత్తం 10 సభ్యులు ఉండ గా, అందులో ఐదుగురు సభ్యులం అవిశ్వాసం కోరుతూ తీర్మానం చేశామని వారు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి తలసాని

నల్లగొండ టౌన్ : బీసీ విద్యార్థి సంఘం ఆధ్వ ర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం -2023 క్యాలెండర్‌ను సోమవారం హైద రాబాద్‌లో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, కామసాని రాము లమ్మ, సోమయ్య, అప్పనబోయిన సైదరాజు, రంగా, రామకృష్ణ, వెంకటేశ్వరు, శ్రీనివాస్, శం బయ్య, కోటి, రామరాజు పాల్గొన్నారు.

గడువు పొడిగింపు

మర్రిగూడ : మే నెలలో నిర్వహించనున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్ష ఫీజు గడువు ఫిబ్ర వరి 10వరకు పొడిగించినట్లు మర్రిగూడ ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ దొడ్డి సుందరయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 9440927542 నంబర్‌లో సంప్రదించాలని అన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

మునుగోడు : మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగే సమావేశానికి అన్నిశాఖ అధికారులు తమ నివేదికలతో హాజరు కావాలని, అన్ని గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు హాజరుకావాలని పేర్కొన్నారు.

నర్సరీ పరిశీలన

చండూరు : మండలంలోని బోడంగిపర్తి గ్రామ పరిధిలో నర్సరీలను, మన ఊరు–మన బడి కార్యక్రమం కింద జరుగుతున్న పనులను ఎం పీడీఓ యాకూబ్ నాయక్ సోమవారం పరిశీలించారు. పనులు వేగంగా చేయించాలని ఏఈ రమేష్‌ను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీఓ స్వరూప రాణి తదితరులు ఉన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న పాస్టర్

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణం లోని ఏఆర్ నగర్‌లో ఫేత్ హోమ్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం పేద వృద్ధు లకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ట్రస్టు డైరెక్టర్ పాస్టర్ సంపంగి లక్ష్మణ్‌పాల్, పాస్టర్లు రుబెన్, యోహాన్, వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు పాల్గొన్నారు.

డీఎస్పీకి ఫిర్యాదు

నల్లగొండ క్రైం : సీఎం కేసీఆర్, మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవిం ద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్‌ఎస్‌వీ నాయకులు సోమవారం నల్లగొండ డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. కార్యక్ర మంలో బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున, నోముల క్రాంతి, హరీశ్, మనోజ్‌కుమార్, సతీష్, గిరిరాథోడ్, సింగం పవన్ పాల్గొన్నారు.

'గంగెద్దు' ఆవిష్కరణ

శాలిగౌరారం : 'గంగెద్దు' కథాశైలి గ్రామీణ సాంస్కృతిక జీవనానికి నిదర్శనమని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని వల్లాల ప్రభుత్వ మోడల్‌స్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు శీలం భద్రయ్య రాసిన గంగెద్దు కథా సంపుటి పుస్తక పరిచయ కార్యక్రమం నల్లగొండలోని టీఎన్ జీఓ భవనంలో ఆదివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పుస్తక పరిచయ కార్యక్రమం చేసి మాట్లాడారు. ప్రముఖ రచయిత సాగర్ల సత్తయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తండు కృష్ణకౌండిన్య, వేముల యల్ల య్య, మునాసు వెంకట్, బోధనం నర్సిరెడ్డి, టీఎన్ జీఓ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.శ్రవణ్, కె.కిరణ్, కోమలి, వ్యవస్థాపక అధ్యక్షులు బక్కా పిచ్చయ్య, ఎల్.లేఖానందస్వామి, మాదగాని శంకరయ్య, ఆనంద్, శంకర్, ప్రభాకర్, పద్మ, కిశోర్‌కుమార్, పద్మాచారి, నాగిరెడ్డి అరుణ్‌జ్యోతి, రామకృష్ణ, భాస్కర్, రఘుపతి, జిఎల్.కుమార్, అమరేందర్, ప్రదీప్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఎస్పీకి అభినందనలు

నల్లగొండ క్రైం : నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అపూర్వరావుకు సోమవారం జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు, పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జాన్ శాస్త్రి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నాయ కులు ఐజాక్‌రాము, మోజెస్, రాజ్‌కుమార్, జాన్‌బాబు, ప్రసాద్, జయచందన్ ఉన్నారు.

విద్యార్థులకు తప్పని తిప్పలు

- బస్సు సౌకర్యం లేక అవస్థలు
- ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న విద్యార్థులు
- మర్రిగూడ మండలంలో చాలా గ్రామాల్లో ఇదే దుస్థితి



అజ్జలాపురం నుంచి యరగండ్లపల్లికి నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థులు



సాయంత్రం వేళ బస్సు కోసం ఎదురుచూస్తున్న విద్యార్థినులు

మర్రిగూడ : మండలంలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు, ప్రయాణికులే కాకుండా ఇతర గ్రామాల్లోని పాఠశాలల్లో చదువు కునే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యా ర్థులు 3.5 నుంచి 4కి.మీ నడుచుకుంటూ వెళ్లి విద్య నభ్యసించాల్సి వస్తోంది. మర్రిగూడ మండల పరిధిలోని యరగండ్లపల్లి హైస్కూల్‌లో పలు గ్రామాల నుంచి విద్యార్థులు వచ్చి విద్యనభ్యసిస్తు న్నారు. అజ్జలాపురం నుంచి 16మంది, కొండూరు నుంచి 16 మంది, తమ్మడపల్లి నుంచి ఏడుగురు ఇలా 33 మంది పక్క గ్రామాల నుంచి విద్యార్థులు నడుచుకుంటూ వస్తున్నారు.

అజ్జలాపురం నుంచి..

అజ్జలాపురం నుంచి యరగండ్లపల్లి వరకు 4కి.మీకి పైగా దూరం ఉంటుంది. ఈ గ్రామానికి బస్సు సౌక ర్యం లేకపోవడంతో విద్యార్థులు నడుచుకుంటూ రావాల్సి వస్తోంది. 10వ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్ర ప్రత్యేక తరగతులు నిర్వహిస్తు న్నారు. నడక ప్రయాణం కావడంతో గంట ముందు గా ఇంటి నుంచి బయలుదేరి పాఠశాలకు రావాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు.

ఎన్నిక సమయంలో వచ్చిన బస్సు..

మునుగోడు ఉప ఎన్నిక పది రోజుల ముందు నుం చి ఇబ్రహీంపట్నంకు చెందిన ఆర్టీసీ బస్సు పాఠశాల సమయానుకూలంగా ఉదయం, సాయంత్రం వేళ ల్లో మాల్ యరగండ్లపల్లి మీదుగా అజ్జలాపురంకు వెళ్లి వచ్చి మర్రిగూడలో రిటర్న్ అయ్యేది. ఆ సమ యంలో విద్యార్థులతోపాటు ప్రయాణికులు కూడా ఇబ్బందులు లేకుండా బస్సు ప్రయాణం చేసేవారు. ఎన్నిక ముగిసిన 3వ రోజు నుంచే బస్సును బంద్ చేశారు.

ప్రైవేట్ వాహనాలే దిక్కు

మర్రిగూడ ఆదర్శ పాఠశాలలో శివన్నగూడ, ఇందు ర్తి, సరంపేట, రాంరెడ్డిపల్లి, కొండూరు, యరగండ్ల పల్లి, తిరగండ్లపల్లి, తమ్మడపల్లి గ్రామాలకు చెందిన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రతినెలా బస్‌పా స్‌లు తీసుకుంటున్నప్పటికీ సమయానుకూలంగా బస్సులు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్ర యించాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. మర్రిగూడ నుంచి యరగండ్లపల్లికి వెళ్లే విద్యార్థిను లు సాయంత్రం 7గంటల వరకు బస్సు కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది. ప్రజాప్రతిని ధులు, ఆర్టీసీ శాఖ అధికారులు స్పందించి విద్యా ర్థుల సౌకర్యార్థం సమయానుకూలంగా బస్సు లను నడపాలని ఆయా గ్రామాల ప్రజలు, విద్యా ర్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

విద్యార్థులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్..

ఒక గ్రామం నుంచి 3 కి.మీ దూరం ఉన్న మరో గ్రామానికి వెళ్లి 1-5వ తరగతి చదివే విద్యార్థులకు రూ.400, 6-8వ తరగతి చదివే విద్యార్థులకు రూ.600 ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ ప్రభుత్వం అందిస్తుం ది. బస్సు సౌకర్యం లేని గ్రామాల విద్యార్థులకు ఈ అలవెన్స్ వర్తిస్తుంది.

ఇంటికెళ్లేసరికి చీకటవుతోంది



నేను 8వ తరగతి నుంచి ఈ స్కూల్‌లోనే చదువు తున్నా. మా ఊరి నుంచి ఇక్కడికి బస్సులు కాదు కదా కనీసం ఆటోలు కూడా రావు. పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. తరగతులకు హాజరై ఇంటికె ళ్లేసరికి చీకటి అవుతుంది.

–అల్వాల మానస, 10వ తరగతి విద్యార్థిని, అజ్జలాపురం

ఆటోలకు వస్తున్నాం



బస్సులు టైమ్‌కు రాకపో వడంతో పాఠశాలకు ఆటోలో వస్తున్నాం. బస్సులు వస్తే బస్‌పాస్ తీసుకుని వచ్చేవాళ్లం. అదనంగా కిరాయిలు పెట్టాల్సి వస్తోంది. బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తే ప్రైవేట్ ఆటో లను ఆశ్రయించం.

–బాయికాడి మహేష్, 10వ తరగతి విద్యార్థి, కొండూరు

అధికారులకు నివేదిక పంపాం



మండలంలో బస్సు సౌక ర్యం లేని గ్రామాలకు చెం దిన విద్యార్థుల వివరాలను నమోదు చేసుకున్నాం. వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ కో సం జిల్లా అధికారులకు నివేదిక పంపించాం. విద్యా సంవ త్సరం చివరిలో విద్యార్థుల ఖా తాలో ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్ జమ అవుతుంది.

–గురువారావు, ఎంఈఓ

శాలివాహనుల అభ్యున్నతికి కృషి



ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు మట్టి పాత్రలు అందజేస్తున్న శాలివాహన సంఘం ప్రతినిధులు

నార్కట్‌పల్లి : శాలివాహనుల అభ్యున్నతికి తనవం తు కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లిం గయ్య తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాయంలో శాలివాహనులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను తెలియజేశారు. నార్కట్‌పల్లిలో మట్టిపాత్రల తయారీ కేంద్రం ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని, కమ్యూనిటీ భవ నానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. స్పం దించి ఎమ్మెల్యే కమ్యూనిటీ హాల్‌కు నిధులు మం జూరు చేస్తానని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమా నికి ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యేకు శాలివాహనులు మట్టిపాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం రాష్ట్ర కార్యదర్శి రాధారపు భిక్షపతి, మండల అధ్య క్షుడు నిమ్మనగోటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి రాధారపు రమేశ్, యాదగిరి, సైదులు, సత్య నారాయణ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు



నోటీస్ అందజేస్తున్న యూనియన్ నాయకులు

నల్లగొండ టూటౌన్ : నీలగిరి మున్సిపల్ కార్యాల యంలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రావాల్సిన 11వ పీఆర్సీ ఏరియర్స్ వెంటనే చెల్లిం చాలని కోరుతూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వ ర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ రమ ణాచారికి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భం గా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ. సలీం మాట్లాడుతూ 2021 జూన్ నుంచి పీఆర్సీ ప్రకారం పెరిగిన వేతనాలు ఇస్తామని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. అయితే మున్సిపాలిటీలో కార్మికులకు 2022 జూన్ నుంచి అమలు చేశారని, పెండింగ్ ఏరియర్స్ త్వరగా చెల్లించకపోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, యూనియన్ పట్టణ కార్యదర్శి పెరిక కృ ష్ణ, పేర్ల సంజీవ, పందుల లింగయ్య, సంతోష్, శ్రీదేవి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధిపై ప్రజలకు అవగాహన

శాలిగౌరారం : జాతీయ కుష్ఠువ్యాధి నియంత్రణ దినోత్సవం సందర్భంగా సీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలంలోని ఆకారం గ్రామంలో సోమవారం ప్రజలకు అవగాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వైద్యాధికారి వెంకన్న, కంటి వెలుగు వైద్యుడు మణిశర్మ ప్రజలకు కుష్ఠువ్యాధిపై అవ గాహన కల్పించారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు. కుష్ఠువ్యాధిపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందాల సమరం రెడ్డి, ఏపీఎంఓ అమర్, ఏఎన్‌ఎం సుమతి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముందుకు సాగని డ్రెయినేజీ నిర్మాణం

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని 23వ వార్డు మాన్యంచల్కలో సీసీ రోడ్డు నిర్మాణం, అండర్ గ్రౌం డ్ డ్రెయినేజీ నిర్మాణానికి టెండర్లు పూర్తయి ఐదు నెలలు దాటినా పనులు ముందుకు సాగడం లేదు. స్థానికంగా నెలకొన్న చిన్న వివాదం కారణంగా ఐదు నెలలుగా పనులు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. పాత డ్రెయినేజీ శిథి లావస్థకు చేరడంతో కొత్తగా అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించాలని అధికారులు పనులు మొదలు పెట్టారు. అయితే కాలనీలో డ్రెయినేజీ నిర్మాణంపై స్థానిక మహిళ ఒకరు మహిళా కమిషన్‌ను ఆశ్రయిం చడంతో మున్సిపల్ అధికారులు నిర్మాణ పనులు నిలిపివేశారు. కానీ అప్పటికే డ్రెయినేజీ నిర్మాణానికి తవ్వకాలు జరపడంతో చెత్తాచెదారం అందులో పడి మురుగు నిలుస్తోంది. డ్రెయినేజీ లేకపోవడంతో దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు త్వరగా పూర్తి చేసి సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం చేపడితే రోడ్డు వెడల్పు కూడా పెరిగే అవకాశం ఉంది.



డ్రెయినేజీ, సీసీ రోడ్డు నిర్మించాల్సిన వీధి

నివేదిక పంపాం

అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, సీసీ రోడ్డు నిర్మిం చాలని టెండర్లు కూడా పిలిచాం. స్థానికంగా ఒకరు మహిళా కమిషన్‌ను ఆశ్రయించగా, వివరణ కోరారు. ఇప్పటికే కమిషన్‌కు వివర ణతో కూడిన నివేదిక పంపాం, త్వరలోనే పనులు పూర్తి చేస్తాం.

– నరసింహారెడ్డి, మున్సిపల్ డీఈ

మహాత్మా గాంధీకి ఘన నివాళి

నల్లగొండ టౌన్ : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధం తి సందర్భంగా వాసవీభవన్‌లోని గాంధీ విగ్రహానికి సోమవారం ఆర్య వైశ్య సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సం దర్భంగా సంఘం అధ్యక్షుడు యామ మురళీకృష్ణ, మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఓం ప్రసాద్, అశోక్, భూపతిరాజు, వనమా మనోహర్, నాంపల్లి నర్సింహ, శ్రీనివాస్, వందనపు వేణు, మిర్యాల మహేష్, రాంబాబు, శ్యామ్‌కుమార్, నవీన్, భాస్కర్, శ్రీకాంత్, మిర్యాల రాధ, దీప్తిలు పాల్గొన్నారు.

నకిరేకల్ : వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో నకిరేకల్ లో సోమవారం మహాత్మాగాంధీ వర్ధంతి జరుపుకు న్నారు. క్లబ్ సభ్యులు గాంధీ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటరమ ణ వైద్యశాలలో పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినే టర్లు ఉప్పల వెంకటరమణ బొల్లం శోభకృష్ణమూర్తి, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ బొల్లం కృష్ణమూర్తి, క్లబ్ అధ్యక్షు రాలు కందగట్ల శ్వేత, ప్రతినిధులు కందగట్ల భవాని, రేపాల సతీష్, దేవరశెట్టి సత్యనారాయణ, వాడకట్టు రాధిక తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

నకిరేకల్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, దైద రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం వేర్వేరుగా గాంధీ వర్ధంతిని జరుపుకున్నారు. పన్నాల రాఘవరెడ్డి, గాజుల సుకన్య, సుంకర బోయిన నర్సింహ, యాసా కరుణాకర్‌రెడ్డి, జటంగి వెంకటనరసయ్య, రాచకొండ లింగయ్య, లింగాల వెంకన్న, ముద్దం విజయ్, బొంబాయి శ్రీను, దేవుల పల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి స్వర నీరాజనం

చిట్యాల : చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో సోమవారం మహాత్మా గాంధీ 75వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భం గా 75 మంది విద్యార్థులతో స్వర నీరాజనం చేశారు. 'రఘుపతి రాఘవ రాజారావ్' అనే పాటను లయ బద్ధంగా 75 మంది విద్యార్థులు 75 మార్లు సామూ హిక గానం చేశారు. అంతకుముందు గాంధీ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బొడిగె విజయ్‌కుమార్ గౌడ్, ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, రెడ్డిమల్ల ప్రశాంతి, ముకుంట్ల వేణు, రొం డి మాధవి, మర్రి రామలింగం పాల్గొన్నారు.

గాంధీ గుడిలో ప్రత్యేక పూజలు

మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని గాంధీ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గాంధీకి ఘనంగా నివాళులర్పించారు. మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు పందిరి గీతారమేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు ప్రొద్దుటూరు శ్రీను, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు వనమా హైమా అరుంధతి, ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ అధ్యక్షులు తేర టుపల్లి హన్మంతు, వాసా విద్యాసాగర్, నాయకులు శీలా సత్యనారాయణ, బుస్సు శ్రీనివాస్, వాసా రాం మోహన్, రంగా వెంకటేశ్వర్లు, కలకుంట్ల రవికుమా ర్, వనమా ప్రవీణ్, ఇమ్మడి వెంకన్న, ఇమ్మడి శ్రీనివాస్, మేడిశెట్టి ఉమాశంకర్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మహాత్మా గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం నిర్వహించారు. ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీపీడీఓ యాదగిరి, సూపరింటెం డెంట్ ప్రదీప్‌కుమార్, ఏపీఓ యాదగిరి, పంచాయ తీరాజ్ ఏఈ మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు బత్తుల ఉషయ్య, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, సత్తి తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న ఆర్యవైశ్యులు



చిట్యాల: గాంధీ గుడిలో పూజలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు



చిట్యాల : చిన్నకాపర్తిలో స్వర నీరాజనం చేస్తున్న విద్యార్థులు



నార్కట్‌పల్లి : నివాళులర్పిస్తున్న ఎంపీపీ

కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల అభివృద్ధి



నకిరేకల్ : జెండా ఎగురవేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య

మునుగోడు : కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే పేద ప్రజల అభివృద్ధి చెందుతారని పార్టీ జిల్లా నాయకుడు మారగోని అంజయ్యగౌడ్ అన్నారు. రాహుల్ గాంధి చేపట్టిన జోడో యాత్ర జమ్మూ కశ్మీర్‌లో ముగింపు సందర్భంగా సోమవారం మునుగోడులో కాంగ్రెస్ జెండాను అంజయ్యగౌడ్ ఎగురవేసి మాట్లాడారు. పాల్వాయి చెన్నారెడ్డి, కుం భం చెన్నారెడ్డి, సురిగి నర్సింహగౌడ్, బాతరాజు సత్తయ్య, ముచ్చపోతుల నర్సింహ, దూదిమెట్ల మల్లేష్, పందుల పర్వతాలు, శ్రీను, నర్సింహారెడ్డి, స్వామి, సాయి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో జెండాల ఎగురవేత

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర జమ్మూ కశ్మీర్‌లో ముగింపు సందర్భంగా సోమవారం నకిరేకల్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, దైద రవీందర్ ఆధ్వర్యంలో వేర్వేరుగా జాతీయ జెండా లను ఎగురవేశారు. పన్నాల రాఘవరెడ్డి, గాజుల సుకన్య, దైద స్వప్న, సుంకరబోయిన నర్సింహ, యాసా కరుణాకర్‌రెడ్డి, జటంగి వెంకటనరసయ్య, గార్లపాటి రవీందర్‌రెడ్డి, నామిరెడ్డి కృష్ణారెడ్డి, రాచ కొండ లింగయ్య, లింగాల వెంకన్న, ముద్దం విజయ్, బొంబాయి శ్రీను, దేవులపల్లి వెంకన్న, శం కర్, బడుగుల శేఖర్ యూసఫ్, నక్షత్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటా

నల్లగొండ రూరల్ : పేదలకు అన్ని విధాలుగా అం డగా ఉంటానని బీఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ అధ్య క్షుడు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. సోమవారం నల్లగొండ మండ లంలోని అనంతారంలో అనారోగ్యంతో మృతి చెం దిన పేరిక శంకరయ్య కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజే శారు. అదేవిధంగా కె.కొండారం గ్రామంలో రమణం మౌనిక అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి రూ 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. పోలీస్ ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి మౌనిక మృతి చెందడం బాధాకర మన్నారు. ఈ కార్యక్రమంలో జైరాంగౌడ్, హరినాథ్, హరిదాస్, నాగరాజు, భిక్షమయ్య, కృష్ణ, శ్రవన్, రాంబాబు, మహేష్ పాల్గొన్నారు.

వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నకిరేకల్ : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ మద్భగవద్గీత మందిర 25వ రజతోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. శ్రీ పరమాత్మా నందగిరి స్వామి, శ్రీ శంకరానందగిరి స్వామి ఆధ్వ ర్యంలో ప్రణవపతాక ఆవిష్కరణ, జ్యోతి ప్రజ్వలన చేసి బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. 108 కలశ ములతో అభిషేకం చేశారు. అనంతరం స్వాములు ప్రవచనాలు, హోమాలు నిర్వహించారు. హాజరైన భక్తులందరికీ టీపీసీసీ నేత దైద రవీందర్ అన్న దానం చేశారు. ఈ వేడుకల్లో గీతా మందిర అధ్యక్షు రాలు వీర్లపాటి జయమ్మ అంతయ్య, కార్యదర్శి మిట్టపల్లి యాదగిరి, కోశాధికారి వీర్లపాటి జానయ్య గుండా వెంకటయ్య పాల్గొన్నారు.



నకిరేకల్ : హోమం నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆల యంలో బ్రహ్మోత్సవాలు సోమవారం అట్టహాసం గా ప్రారంభమయ్యాయి. జనవరి 30 నుంచి ఫిబ్ర వరి 3 వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, క్షేత్రపాలక ఆంజనేయస్వామికి అర్చన, కుండ సంస్కారం, యాగశాల ప్రవేశం, అంకురార్పన, నవగ్రహ యోగిని వాస్తు క్షేత్రపాలక సర్వతోభద్రమండల స్థాపనలు నిర్వహించారు. చివరి రోజు ఫిబ్రవరి 3న శ్రీదేవి భూదేవి సహిత శ్రీవేంకటేశ్వర స్వామి కల్యా ణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యు లు మేడం ప్రభాకర్, గౌరు గోపాలకృష్ణమూర్తి, పారేపల్లి పురుషోత్తం, మండడి వెంకట్‌రెడ్డి, లిం గారెడ్డి, సుమలత, గిరిజ, కేపీఎస్‌మూర్తి, నిర్మల, అర్చకులు రామకృష్ణశాస్త్రి, పవన్‌కుమార్ శర్మలు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ దినోత్సవం



కట్టంగూర్ : మౌనం పాటిస్తున్న ఎంపీపీ ముత్తిలింగయ్య, తదితరులు

కట్టంగూర్ : జాతీయ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరుల ఆత్మలకు శాంతి కల గాలని కోరుతూ సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మౌనం పాటించారు. అదేవిధంగా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గాంధీ చిత్రపటానికి ఆయా పాఠశా లల హెచ్‌ఎంలు పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య పాల్గొని మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పిం చిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.సునిత, సూపరింటెండెంట్ చలపతి, ఏపీఓ రాంమోహన్, ఏపీఎం చెవుగోని వినోద, పీఆర్ఏఈ జమీల్‌అహ్మద్ తదితరులు ఉన్నారు.

నల్లగొండ : అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలె క్టర్ భాస్కర్‌రావు రెండు నిమిషాలు మౌనం పాటిం చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి మోతీలాల్, అధికారులు, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

స్థలం ఉన్న పేదలకు రూ.5 లక్షలు ఇవ్వాలి

చండూరు : ఇంటి స్థలం కలిగిన ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు మం జూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం చం డూరు మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మం డల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సొంత ఇంటి స్థలం కలిగిన పేదలకు ప్రభుత్వం రూ.3 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ప్పటికీ అమలు చేయలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.5 లక్షల వరకు ఇవ్వాలన్నారు. సీపీఎం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గౌసియా బేగం, కొత్తపల్లి నర్సింహ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి

నల్లగొండ టౌన్ : పట్టణంలోని నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయం లో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో వేలాది మంది నిరుపేద లు ఉపాధి కోసం వచ్చి అద్దె ఇళ్లల్లో ఉంటూ ఇబ్బం దులు పడుతున్నారన్నారు. వారందరికీ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో మల్లేపల్లి ఆదిరెడ్డి, గాదెపాక రమేష్, పబ్బు వీరస్వామి, లెనిన్, యూసుఫ్, విఘ్నేశ్వర్, కౌసల్యానాయక్, పుటం సుజాత, జానకమ్మ, రేణుక, వీరయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

ఉప సర్పంచ్‌గా శ్రీనివాసులు



మునుగోడు : మండలం లోని చీకటిమామిడి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా ఏరుకొండ శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 20 రోజుల క్రితం ఉప సర్పంచ్‌గా ఉన్న పోలగోని ప్రకాష్‌గౌడ్‌పై వార్డు సభ్యులు అవిశ్వాసం పెట్టి నెగ్గడంతో అధికారులు సోమవారం తిరిగి ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహిం చారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీ డీఓ జానయ్య, ఎంపీఓ సుమలత ఎన్నిక నిర్వహిం చారు. మొత్తం 10 మంది వార్డు సభ్యులకు 6 గురు వార్డు సభ్యులు హాజరయ్యారు. అందులో శ్రీనివాస్ ఉప సర్పంచ్ పదవికి పోటీ పడుతున్నట్లు ముం దుకు రాగా.. మిగిలిన సభ్యులు ఏకగ్రీవంగా చేతు లు ఎత్తి మద్దతు పలికారు. దీంతో శ్రీనివాసులు ఉప సర్పంచ్‌గా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. అనంతరం ఆ గ్రామంలోని బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాసులును ఘనంగా సన్మానించి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

నేటి నుంచి శిక్షణ తరగతులు

నార్కట్‌పల్లి : దామరచర్లలో మంగళ, బుధవారాల్లో జరిగే ఎస్‌ఎఫ్ఐ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగ తులను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్ఐ నకిరేకల్ డివిజన్ కార్యదర్శి ఆమనగంటి గోపీనాథ్ సోమ వారం ప్రకటనలో కోరారు. జిల్లాలో విద్యార్థి ఉద్య మానికి నాయకత్వం వయసు, విద్యార్థుల సమస్య లపై శిక్షణ తరగతుల్లో చర్చించనున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 250 మందికి పైగా హాజరవుతారని పేర్కొన్నారు.